కలకుంట్ల వారు సమర్పించు శ్రీపతి ఫిలింస్
ప్రియబాంధవి
కలర్
దర్శకత్వం: దొరై నిర్మాతలు: కె.యస్.రావు & బ్రదర్స్
సంగీతం: పెండ్యాల నిర్మాణ నిర్వహణ: బి.వెంకటేశ్వర రావు
1979

— నటీనటులు —

రంగనాథ్, ధూళిపాళ, కాంతారావు, రావికొండలరావు, నాగేష్

మోదుకూరి సత్యం, వల్లం నరసింహారావు, మల్లాది

మా. అనిల్ కుమార్

శారద, రూప, పండరీబాయి, వాణి, విజయభాను, శంకర లక్ష్మి

జూ॥ కాంచన, రాధాకుమారి, బేబి తులసి బేబి సుభప్రియ

సాంకేతిక నిపుణులు

కథ	శ్రీ పతిఫిలింస్ యూనిట్
మాటలు	సముద్రాల (జూ)
పాటలు	కొసరాజు, గోపి, శ్రీ శ్రీ
సంగీతం	పెండ్యాల
నేపథ్యగానం	ఎస్. పి. బాలసుబ్రమణ్యం, సుశీల, జానకి, యల్. ఆర్. ఈశ్వరి, నరసింహారావు
ఛాయాగ్రహణం	వి. రంగా
కళ, పబ్లిసిటీ డిజైన్స్	యం. వరదారెడ్డి
కూర్పు	జి. వెంకట్రామన్
నృత్యం	చిన్ని, సంపత్
దుస్తులు	చక్రధరరావు, కోటేశ్వరరావు, అప్పారావు
మేకప్	టి. ఎస్. నారాయణ, సుబ్బారావు, రమణ, చిరంజీవిరావు, రామస్వామి
స్టిల్స్	ఈశ్వరబాబు
ప్రెస్ రిలేషన్స్	శ్రీనివాస్
ప్రెస్ పబ్లిసిటీ	లక్ష్మి పబ్లిసిటీస్ (విజయవాడ)
శబ్దగ్రహణం, సాంగ్స్	కోటేశ్వరరావు (జెమిని) కణ్ణన్ (భరణి)
డైలాగ్స్	మూసాయిబ్రహీం (ప్రకాష్)
రీరికార్డింగ్	మీనన్ (వాహిని)
ప్రొడక్షన్ మేనేజరు	కందవల్లి సత్యం
నిర్మాణ, నిర్వాహకుడు	బి. వెంకటేశ్వరరావు
సహాయ దర్శకుడు	యం. వెంకట్రావు
సహకార దర్శకుడు	యం. రామకృష్ణ

.... పాటలు ....

పాట 1 రచన : గోపి

పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి

ఆమె : మధురమైన కావ్యంలా – మరపురాని గీతంలా
అలా అలా సాగిపోవాలీ.... జీవితం ॥మధుర॥
అతను : ఒకరి చూపు ఒకరికి బాటై – ఇద్దరిదీ ఒకటే మాటై ॥ఒకరి॥
ఆమె : నీ కౌగిలి మమతకు కోటై – కలతనేది కలలోమాటై ॥నీ కౌగిలి॥
అతను : అలా అలా సాగిపోవాలీ... జీవితం ॥మధుర॥
అతను : తొలిచూపుల కొత్తదనాలు – సిరిముద్దుల తియ్యదనాలు ॥తొలి॥
ఆమె : నూరేళ్ళకు నిలవుండాలి – ఏవేళా కలిసుండాలి ॥నూరే॥
అతను : అలా అలా సాగిపోవాలీ.... జీవితం ॥మధుర॥
ఆమె : ఒక చేయి నను నడిపేది – ఒక చేయి నే నడిపేది ॥ఒక చేయి॥
అతను : ఒక చల్లని మనసేకాదా – ఇద్దరినీ లాలించేది ॥ఒక చల్లని॥
ఆమె : అలా అలా సాగిపోవాలీ .. జీవితం ॥మధుర॥

పాట 2 రచన : యం. గోపి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

స స స సోగ్గాడా పెళ్ళయ్యిందా–నినిని నీ నోటికి మూతపడిందా .. ॥ససస॥
ఒంటి కాయ సొంఠికొమ్ము ఇన్ని రోజులూ
కొంగు విడిచిపోలేవిక ముందు రోజులూ ॥ఒంటి॥
ఇకనుంచీ బలాదూరు తిరగకూడదు టేక్ కేర్ ఆఁ....
తిరిగినా ఇల్లాలికి తెలియకూడదు ॥ఇకనుంచి॥
నీకు తెలిసినా నిలదీసి అడగకూడదు
ఇద్దరిలో ఏవేళా రగడ కూడదు ॥స స స॥
అవునంటే కాదనటం ఆలిలక్షణం–కాదన్నది అవుననటం మొగుడిదుర్గుణం
యామ్ ఐ కరెక్ట్ ఆఁ— ॥అవునంటే॥
ఎందరికో పెళ్ళంటే ప్రాణ సంకటం
కొందరికే తెలుసునోయి కలిసి బ్రతకటం ॥స స స॥

పాట 3 రచన ; యం. గోపి

పాడినవారు : ఎస్. జానకి అండ్ పార్టీ

ఆడుతూ పాడుతూ చదివేదే చదువు
రేపు మీరు నేర్పేదే అచ్చమైన చదువు ॥ఆడుతూ॥
గాలీ, నీరు, నింగీ, నేల - అన్నీ మనిషికి గురువులే
స్వార్థమనేది, ద్వేషమనేది - వాటికెన్నడూ తెలియవులే
వాటికెన్నడూ తెలియవులే ॥ఆడుతూ॥
రతనాలకన్నా, విలువైనదేది? - లోకాన అన్నిటికన్నా, బలమైనదేది ...?
రతనాలకన్నా విలువైంది మాట - అన్నింటికన్నా బలమైంది ప్రేమ
లా లల, లా లల, లా లలలలా.... ॥ఆడుతూ॥
నలుగురు ఒకటై కలిసి బ్రతకటం - కాకులనించీ నేర్చుకో
నమ్మినవారికి తోడు నిలవటం - కుక్కను చూసి తెలుసుకో
ఏది తప్పో, ఏది ఒప్పో - నీకు నువ్వే ఎంచుకో
తప్పు జరిగితే మన్నించటమూ - తల్లినుంచీ నేర్చుకో....
తల్లినుంచీ నేర్చుకో ॥ఆడుతూ॥

పాట 4 రచన : కొసరాజు

హ రి క ధ ; పాడినవారు : యం. యల్. నరసింహమూర్తి

భక్తాగ్రేసరులారా, శ్రీ మల్లిఖార్జున దేవుని
సమక్షమున, కధాకాలక్షేపం చేయుటకు,
అవకాశం కల్పించిన శ్రీ స్వాములవారికి - నేను సర్వదా కృతజ్ఞుడను....
నమః పార్వతీ పతియే, హర హర మహాదేవ....
వినుడి వినుడి కైలాసనాధుని - వింతయైన కధనూ
వీనుల విందుగ ఆలింపుడు - గంగా వివాహ కధను.
భక్తిమీరగా, రక్తిచేరగా - ముక్తిపదము చేకూరగా ॥వినుడి వినుడి॥
పశుపతి చనుదెంచెను - భూలోకమునకూ, పశుపతి చనుదెంచెనూ
విభూతి రుద్రాక్షమాలలు ధరించి, విలాసమ్మగు వేషమ్ము దాల్చి
ఆ,అ,ఆ,ఆ, పశుపతి చనుదెంచెను

హేలాపురమున శంఖు దేవయ్యాయను శివభక్తుడు కలడు
చేపలమ్ముకొను వ్యాపారంలో – సిద్ధహస్తు డతడూ
అతనికి ముద్దులపట్టి యగుచు గంగమ్మ జనించెను
ఆ బాలామణి సొగసు, శివుడు కన్నారగ చూసెనూ.... చూచి,
ఆహా ఏమందు యీబాల సొగసు – అబ్బా ఆగకవున్నది నా మనసు ॥అహా॥
ఈ వయ్యారము, ఈ సింగారమూ, తతోం, త ఝుం,
ఈ వయ్యారము, ఈ సింగారమూ – తకిట ఝుణతోం
తతోం. తఝుం, తరికిట, తరికిటత ॥యీ వయ్యారము॥
ఏరేడు పధ్నాలుగు లోకాల గనము ॥ఏమందు॥
భవుడు గంగాలోలుడై, శంఖుదేవయ్యతో
నీ పుత్రికను నేను .. వివాహమాడెదనని అడుగుటయూ
నేనేడ నీవేడ స్వామీ, నీ మామనగుటకు తగనయ్య స్వామీ ॥నేనేడ॥
నక్క ఎక్కడ, నాగలోక మెక్కడనయ్యా
నవ్వరా ఎవరైన, ఓ జంగమయ్యా.... అనుటయూ,
శివుడు శంఖుదేవయ్యను ఒప్పించి, గంగను నెత్తిన పెట్టుకొని
కైలాసమునకు తోడ్కొనిపోగా....
ఉగ్ర రూపిణియగు పార్వతి ఏమంటున్నది....

పాట 5 రచన : కొసరాజు

బుర్రకథ పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఒ.... వినరా భారతదేశ చరిత్రను, వీనుల విందుగను,
తందాన తాన.... హై ॥వినరా॥
స్వాతంత్ర్యమ్మును సాధించిన-మన పౌరుష గాధనూ, తందాన తాన హై-
భారత దేశం రత్నగర్భరా – ఓహో, ఓహో
బంగారు పండే భాగ్యసీమరా – ఓహో. ఓహో ॥భారతదేశం॥
సిరిసంపదలతో తులతూగే – జీవగడ్డ యిదిరా
తందానా, తందానా, ఓ దేవనందనానా – ఓ తయ్యకు తాదిమిత
యిలాంటి దేశాన్ని బ్రిటిషువాళ్ళు ఆక్రమించి
భారతీయుల్ని బానిసల్ని జేశారయ్యా – అయ్యో....

యిలా వుండగా గాంధీ మహాత్ముడవతరించి
ఏం చేశాడయ్యా?
ఆఁ.... అరె కత్తి పట్టవద్దన్నాడు.... హై – కఱ్ఱ ఎత్తవద్దన్నాడు.... హై
సత్యాగ్రహమను ఆయుధమ్ముతో – స్వరాజ్యమును సాధించాడు
భళానోయి భాయి తమ్ముడా, సై భాయి భళానోయి
దాదానా, ఒఁ తయ్యకు తాదిమిత
యీవిధంగా ఇంగ్లీషువాళ్ళని పారద్రోలి
మన నాయకులు ఏలా తయారైనారంటే – ఎలా తయారైనారయ్యా
పదవులు కావలెనన్నారు, మేమే పరిపాలించాలన్నారు ॥పదవులు॥
అధికారమును ఆక్రమించారురా – అవకతవకలు చాలా చేశారురా,
భళానోయి భాయి తమ్ముడా సై భాయి భళానోయి దాదానా
ఓ తయ్యకు తాదిమిత –
దేశం గీశం సంగతి అవతల తీసి పెట్టినారే భళా భళి
నీతి నిజాయితి ఏడు నిలువులలో పాతిపెట్టినారే భళా భళి
తమ బంధువులను పైకి తెచ్చుటకు తిప్పలు పడ్డారే, తందానతాన
అరెరెరె, ఇలాగ వుంటే భారతదేశం ఏమైపోతుంది – తందానతాన
అరాచమ్ముతో, విప్లవాలతో అదుపు తప్పుతుంది – తందానతాన

పాట 6 రచన : కొసరాజు
భరత నాట్యం పాడినవారు : పి. సుశీల

రారా భువన సుందరా – నగుమోము చూపించి,
నా ముద్దు చెల్లింప – రారా భువన సుందరా
నీ మీదె నా మనసు నిలిచిందిరా
యీ నెరజాణ నిన్నే వలచిందిరా ॥నీమీదే॥
అలక ఏలరా – పలుకవేలరా ॥అలుక॥
ఒగలు చాలించి – బిగువు మానరా ॥రారా భువన॥
కన్నులు మూసిన కలలో నీవే – కనిపించుచున్నావురా
తాళలేనురా – తగిన దానరా ॥తాళ॥
తాపమింక నే నాపలేనురా ॥రారా భువన॥

పాట 7 రచన : కొసరాజు

కేబరే నాట్యం పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

లాలా, లలలలలలలలల - లాల్లాలా, లల్లాలా, జూజూజూ - హై
అందంలో పందెం వేస్తా - సై సై అని సవాలుజేస్తా ॥అందంలో॥
కొమ్ములు తిరిగిన మొనగాణ్ణయిన-పల్టీగొట్టేస్తా, అహ, తమాషా జూపిస్తా
అహ, అహ, ఓహో, ఊమ్ - య్యా య్యా య్యా య్యా
గజ్జె గట్టి కాల్ కదిలించినా - గుమ్మెక్కిపోవాలి - అహ గుమ్మెక్కిపోవాలి
ముసి ముసి నవ్వులు విసిరానంటే - మోజులో మునగాలి
అహ, మోజులో మునగాలి - నా కొంగు గాలి తగిలిందంటే
నా ఓర చూపు పడ్డదియంటే ॥నా కొంగు గాలి॥
ఉక్కిరి బిక్కిరి కావాలి - నా వొళ్ళో వచ్చి వాలాలి ॥అందంలో॥
రంభా ఊర్వశి దేవకన్యలు - నా ముందు బలాదూర్, బలాదూర్
సొంపుసొంపుల వయ్యారాలకు పెట్టిందిపేరు షంషేర్, షంషేర్
నా పేరే బ్యూటీ రాణి - వారెవ్వా వచ్చి బరాణి ॥నా పేరే॥
మాటల్తో పని ఏముంది - ఈరోజు మంచి ఛోణి ॥అందంలో॥

పాట 8 రచన : శ్రీ శ్రీ

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అమ్మా....ఎవరూ నీకు లేరనీ - ఎవరికీ నీవు కావనీ
ఎటువైపమ్మా ఈ గమనం - గమ్యంలేని ఈ పయనం
వెలిగే కరువై బ్రతుకే బరువై - పగిలేనమ్మా నీ హృదయం? ॥అమ్మా॥
అమ్మ సమస్య పరిష్కరించగా - ఆత్మాహుతికే తలపడ్డావా ?
నాటికి నేటికి మరి యేనాటికి - సాటిలేని త్యాగం చేశావా ॥అమ్మా॥
నీ సమస్య యిది కానేకాదు
ఈ పరీక్షలో, ఈ దుస్థితిలో - సృష్టికర్తకే కఠిన పరీక్ష
పరిష్కారమే చూపిస్తాడో - ఆ పైవాడిక ఏంచేస్తాడో
పాషాణంలా పడివుంటాడో....

కలకుంట్ల వారు సమర్పించు శ్రీపతి ఫిలింస్



ప్రియబాంధవి

కలర్

దర్శకత్వం: దొరై నిర్మాతలు: కె.యస్.రావు & బ్రదర్స్

సంగీతం: పెండ్యాల నిర్మాణ నిర్వహణ: బి.వెంకటేశ్వర రావు